www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 5 ఏప్రిల్ 2023

5

చిత్తూరు

నేడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి

ప్రజాశక్తి-చిత్తూరు: భారత మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని బుధవారం బి.ఆర్.అంబేద్కర్ భవన్‌లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉ.9 గం.లకు స్థానిక గంగినేని చెరువు వద్ద ఉన్న పార్క్‌లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి బి.ఆర్.అంబేద్కర్ భవన్ వరకు జగ్జీవన్ రామ్ చిత్రపటం ఊరేగింపు, అనంతరం బి.ఆర్.అంబేద్కర్ భవన్‌లో కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన మంత్రులు, జెడ్పీ చైర్మన్, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొంటారన్నారు. డివిఎంసి సభ్యులు, వివిధ దళిత సంక్షేమ సంఘ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

పకడ్బందీగా రీ సర్వే పనులు

● అభివృద్ధి పనుల భూసేకరణ పూర్తి చేయాలి ● జేసీ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రీ సర్వే పనులు మొదటి దశ పూర్తి అయిన గ్రామాలలో సర్వే రాళ్ళు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిఆర్ఓ, ఎస్.రాజశేఖర్‌తో కలిసి తహశీల్దార్లతో రీ సర్వే, ఇతర సంబంధిత రెవెన్యూ అంశాలపై జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ శ్మశాన వాటికలకు సంబంధించి భూసేకరణ తో పాటు అలీనేషన్ ప్రతిపాదనలు సిద్ధం చేసి అప్పగించాలన్నారు. అసైన్‌మెంట్ భూముల కేటాయింపుకు సంబంధించి పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. అసైన్‌మెంట్ భూముల లబ్ధిదారులకు సంబంధించి డి ఫారం పట్టా, వెబ్‌ల్యాండ్ అడంగల్, పాస్ బుక్, టైటిల్ డీడ్‌లను ఈ నెల 15 లోగా సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 90 రోజుల ఇంటి పట్టాలకు సంబంధించిన స్థలాలు గుర్తించి వెంటనే సిద్ధం చేయాలని తెలిపారు. రీ సర్వే పనులకు సంబంధించి మొదటి దశలో పూర్తి అయిన 134 గ్రామాలకు సంబంధించిన సర్వే రాళ్లనాటే ప్రక్రియ వేగవంతం చేసి నెలాఖరు లోగా పూర్తి చేయాలన్నారు. వచ్చిన భూ హక్కు పత్రాలను పెండింగ్‌లో లేకుండా పంపిణీ చేయాలని తెలిపారు. రెండవ విడత రీ సర్వే కార్యక్రమం వేగవంతం చేయాలని తెలిపారు. కుప్పం ఆర్డిఓ శివయ్య, ఎస్‌డిసి పర్వీన్, ఆర్డిఓలు రేణుక, సుజన, మండలాల తహశీల్దార్లు, డిటిలు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న నగర కమిషనర్ అరుణ

చిత్తూరు నగరాభివృద్ధికి కలిసి పనిచేద్దాం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరాభివద్ధికి స్వచ్ఛంద సంస్థలు, కాలనీల అసోసియేషన్లు, ఇతర సంఘాలు కలిసి పని చేద్దామని నగర కమిషనర్ జె అరుణ పిలుపునిచ్చారు. నగర అభివద్ధిలో భాగంగా మంగళవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో పలు స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు, కాలనీల అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర అభివద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాలు, కాలనీల్లో సమస్యల పరిష్కారం, మెరుగైన సమాజ నిర్మాణానికి సంఘాలు, సభ్యుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. నగరంలో నెలకొన్న ప్రధాన సమస్యలు, మౌలిక సదుపాయాల అభివద్ధి తదితర అంశాలపై సభ్యులు నిర్మాణాత్మక సూచనలు, సలహాలు అందించారు. నగర అభివద్ధి కోసం స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు కలిసికట్టుగా పూర్తి సహకారాన్ని అందిస్తామని సభ్యులు తెలియజేశారు. ఇలాంటి సమన్వయ సమావేశాలు తరచూ నిర్వహించడంతో చాలావరకు సమస్యలు పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర అభివద్ధిలో స్వచ్ఛంద సంస్థలు, యూత్ సభ్యులు, కాలనీ సంఘాలతో కలిసి చర్చించాలనే ఉద్దేశంతో సమావేశం నిర్వహించామన్నారు. నగరాభివద్ధిలో సంఘాల పాత్ర ఎంతో ప్రధానమైనదన్నారు. రాబోయే సంవత్సరంలో నగరాభివద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలి, సంఘాల తరపున ఎలాంటి సహకారం కావాలి, కలిసికట్టుగా ఏం చేయగలం అనే విషయాల పైన చర్చించి నిర్ణయం తీసుకుందామని పిలుపునిచ్చారు. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, సీఎంఎం గోపి, స్వచ్ఛంద సంస్థలు, యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అక్రిడేషన్లు ఇవ్వండి

ఆర్‌డిఒ కు జర్నలిస్టుల వినతి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఆంక్షలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్లు ఇవ్వాలని చిత్తూరు ప్రెస్‌క్లబ్ నేతృత్వంలో జర్నలిస్టులు మంగళవారం ఆర్‌డిఒ రేణుకకు

ఆర్‌డిఒకు వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టులు

సమస్యల పరిష్కారం కోరుతూ వినతి చేశారు. జిల్లాలో జర్నలిస్టుల అక్రిడేషన్లు రెన్యూవల్ చేయాలని, బస్సు పాసులను వెంటనే ఇవ్వాలని, అక్రిడేషన్ కమిటీలో యూనియన్ ప్రాధాన్యత కల్పించాలని, ప్రతి మండలంలో 100 పత్రికలు అనే నిబంధనను సడలించాలని, అసంబద్ధత జీవో నిబంధనలను తొలగించాలని చిత్తూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి లోకనాథన్, అశోక్ కుమార్ కలిసి ఆర్‌డిఒ దష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్, సమాచార శాఖ అధికారుల దష్టికి తీసుకెళ్తామని ఆర్‌డిఒ హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో పాత్రికేయులు షకీల్, శివ ప్రసాద్, రాజేష్ తదితరులు ఉన్నారు.

నేడు కోదండరామస్వామి రథోత్సవం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ ఛైర్మన్ వెంకటేశ్వరగుప్త

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: స్థానిక కోదండరామస్వామి రథోత్సవం బుధవారం సాయంత్రం ఆరు గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ వెంకటేశ్వరగుప్త తెలిపారు. మంగళవారం స్థానిక కోదండరామస్వామి ఆలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆలయ ఛైర్మన్ మాట్లాడుతూ అత్యంత పురాతనమైన కోదండరామ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 33 సంవత్సరాల తరువాత తిరుచ్చి నుంచి స్వామి వారి రథాన్ని తయారు చేసి బుధవారం చిత్తూరు మాడవీధుల్లో రథోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పాల్గొని స్వామి వారి రథోత్సవాన్ని తిలకించాలని కోరారు. ధర్మకర్త రాజా, ప్రధాన అర్చకులు వేణుగోపాల్ స్వామి, సతీష్, మురళి, ఆలయ కార్యనిర్వహణాధికారి సుబ్రమణ్యాలు పాల్గొన్నారు.

పశుసంవర్ధక శాఖ ఏడీకి ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పశుసంవర్ధశాఖ ఏడీ వెంకట్రావ్‌కు పశు సంవర్ధశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పించారు. ఈ సందర్భంగా ఆయనకు మంగళవారం స్థానిక మ్యాంగో భవన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళన సభలో ఉమ్మడి జిల్లాలోని పశుసంవర్ధశాఖ ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పశుసంవర్ధశాఖ ఏడీగా వెంకట్రావ్ అందిచిన సేవలను గుర్తు చేసుకున్నారు. పదోన్నతిపై విజయవాడ కార్యాయాలనికి వెళుతున్న వెంకట్రావ్ ఉన్నత పదవులు అధిరోహించాలని పలువురు ఉద్యోగులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రాఘవులు, పశుసంవర్ధకశాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మీయ సభలో మాట్లాడుతున్న వెంకట్రావ్

నిర్వహణ నిధులెక్కడ

● జేబుల నుంచి ఖర్చు పెడుతున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:

పిల్లల్ని బడులకు పంపండి అన్నీ ప్రభుత్వమే చూసుకుంటుంది. బడిఈడు పిల్లలు బడుల్లోనే ఉండాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెరగాలి, గోరుముద్ద, అమ్మఒడి, జగన్న కానుక, నాడు-నేడు విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవి రోజూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్న మాటలు. ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మంచివే, అయితే బడుల నిర్వహణ కోసం పైసా విదిల్చక పోవడంతో బడుల నిర్వహణ కోసం అయ్యోర్లు జేబుల నుంచి ఖర్చు చేయాల్సి వస్తోందని ప్రభుత్వ బడుల అయ్యోర్లు వాపోతున్నారు. కరెంటు బిల్లులు సైతం తమ జేబు నుంచే ఖర్చు చేయాల్సి వస్తోందంటున్నారు.

చిత్తూరు నగరంలోని గిరింపేట ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నెలకు కరెంటు బిల్లుకోసం రూ. 1,500 నుంచి రూ. 2 వేల వరకు నాలుగు నెలలుగా తన జేబు నుంచి ఖర్చు చేశారు. అదనం స్టేషనరీ, రిజిస్టర్లు ఇతర ఖర్చులు తానే భరించాల్సి వస్తోందంటున్నారు. పాఠశాలలో చిన్న, చిన్న మరమ్మతులకు సొంత డబ్బులు ఖర్చు పెట్టాల్సి వస్తోంటున్నారు. ఇది ఈ ఒక్క పాఠశాల్లో మాత్రమే కాదు జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి. కొందరు ఉపాధ్యాయులు తమ సొంత డబ్బులు ఖర్చు చేస్తుంటే కొందరు పట్టించుకోవడం లేదు. బడుల నిర్వహణ కోసం నెలవారీ విడుదల చేసే నిధులు గత ఐదు, ఆరు నెలలుగా విడుదల కాకపోవడంతో ఆయా పాఠశాలల్లో అవసరమైన చాక్‌పీసులు దగ్గర నుంచి అన్నింటికీ అయ్యోర్లు జేబు నుంచి ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇదే పరిస్థితి కొనసాగితే ఎంత కాలం జేబు నుంచి ఖర్చు చేయాలంటూ వారు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 4,507 ఉన్నాయి. కొత్తగా ఎయిడెడ్ పాఠశాలలు కూడా విద్యాశాఖలో విలీనం అయ్యాయి. ప్రభుత్వ బడుల బలోపేతం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల చేరిక పెరిగింది. స్టేషనరీ ఖర్చులు కూడా పెరిగాయి. ఈ ఏడాది జూలైలో పాఠశాలలను పున:ప్రారంభించారు. నాలుగు నెలలు గడుస్తోంది. బడుల నిర్వహణకు నేటి వరకు ప్రభుత్వం ఒక్క రూపాయి విడుదల చేయలేదు. నేటి వరకు జేబు నుంచి ఖర్చు చేసిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండీ ఎప్పుడు తిరిగి వస్తాయో తెలియని పరిస్థితి. పాఠశాల్లో చదివే విద్యార్థుల సంఖ్యను బట్టి నిర్వహణ ఖర్చులు ప్రభుత్వం మంజూరు చేస్తుంది 30 మంది పిల్లలుంటే రూ. 10 వేలు 30 నుంచి 100 మంది పిల్లలుంటే రూ. 25వేలు, 100 నుంచి 250 మంది పిల్లలుంటే రూ.50వేలు, 250 నుంచి 1000 మంది పిల్లలుంటే రూ. 35వేలు మంజూరు చేసే అవకాశముంది. బడుల నిర్వహణ ఖర్చు లెక్కలు బాగానే ఉన్నా ప్రభుత్వం విడుదల చేసే నిధులు బడుల విద్యుత్ బిల్లులు, చాక్‌పీసులు, డస్టర్లు, పరీక్షల నిర్వహణ స్టేషనరీ, మరుగుదొడ్లను శుభ్రం చేసేందుకు ఫినాయిల్, చీపుర్లు కొనుగోలు కోసం ఖర్చు చేయాల్సి ఉంటుంది. నాలుగు నెలలకు పైగా నిధులు లేక పాఠశాల ప్రధానోపాధ్యాయులే జేబు నుంచి ఖర్చు పెట్టుకోవాల్సి వస్తోంది. ఒక్క నెల లేదు రెండు నెలలు అంటే సర్దుకోవచ్చు నాలుగు నెలలకు పైగా తమ చేతి నుంచి ఖర్చు చేయాలంటే ఇబ్బంది పడాల్సి వస్తోందని ప్రధానోపాధ్యాయులు వాపోతున్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ బడుల రూపురేఖలు మారుస్తున్న ప్రభుత్వం నిర్వహణ ఖర్చుల కోసం నిధులు విడుదల చేయాలని కోరుతున్నారు. జిల్లా వ్యాప్తంగా నాడు-నేడు రెండవ దశలో 1,103 పాఠశాలల్లో ప్రారంభించారు. మార్చి 15 నుంచి రెండు విడతలలో జిల్లాకు రూ. 48.8 కోట్లు విడుదల చేశారు. 420 పాఠశాలలకు సంబంధించి అదనపు తరగతి గదులు మంజూరు కాగా 282 పాఠశాలలో పనులు జరుగుతున్నాయి. పాఠశాలలకు సంబంధించి రిపేర్లు, టాయిలెట్ గదుల నిర్మాణానికి మొదట ప్రాధాన్యత ఇచ్చి ఆ పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలందాయి. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తున్న ప్రభుత్వం నిర్వహణ కోసం కనీస ఖర్చులు కూడా ఇవ్వకపోవడం వల్ల ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠశాల నిర్వహణ కోసం నానాతంటాలు పడాల్సి వస్తోంది.

నాడు-నేడుతో రూపురేఖలు మారిన ప్రభుత్వ పాఠశాలలు

ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది

బడుల నిర్వహణ కోసం మంజూరు చేసే నిధులు పెండింగ్ వాస్తవమే. ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సి ఉంది. ప్రధానోపాధ్యాయులు ఖర్చు చేసి డబ్బుల వివరాలను ఓచర్లతో సహా ఎంఇఒ లకు పంపాలి. ప్రభుత్వం నిధులు విడుదల చేసిన తరువాత తీసుకోవచ్చు. కొన్ని పాఠశాలల్లో పాఠశాల అభివృద్ధి కమిటీలు నిర్వహణ ఖర్చులు భరిస్తున్నాయి. నిధులు లేవనే సాకుతో ఎలాంటి అశ్రద్ధ చేయ డానికి వీలులేదు. ప్రతి పాఠశాల్లో ఉపాధ్యాయులకు అవసరమైన స్టేషనరీతో పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

– విజయేంద్రరావు, జిల్లా ఇన్‌ఛార్జి విద్యాశాఖాధికారి

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

డిప్యూటీ సీఎం నారాయణ స్వామి

ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలగుంట, బీసీ కాలనీ, బొండు వీధి, గొల్లచెంగమ్మ వీధి, శివాలయం వీధి, దివిటివీధి, టీకేఎం వీధులలో సర్పంచ్ ధనంజయవర్మ, ఎంపీపీ లతబాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారు లక్ష్మమ్మ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా సంక్షేమాలను అందిస్తున్నారు. అలాగే రోసయ్య(90) మాట్లాడుతూ పింఛన్ రూపంలో నాకు, రైతుభరోసా, ఆసరా, వసతిదీవెన వంటి పథకాలను మా కుటుంబానికి అందిస్తున్న మహానుభావుడు సీఎం జగన్ అన్నారు.

రాణీమహల్‌కు మహర్దశ: సీఎం జగన్ చొరవతో సంస్థానాధీశులు నిర్మాణం చేపట్టిన చారిత్రాత్మక కట్టడాల్లో ఒక్కటైన రాణీమహల్ పురావస్తుశాఖ ద్వారా త్వరలో మ్యూజియం ఏర్పాటు చేసి టూరిజం కారిడార్‌కు కషి చేస్తానని ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యుత ప్రధాన కార్యదర్శి ధనంజయరెడ్డి, రాష్ట్ర ముస్లీం మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి హమీద్ బాషా, ఏఎంసీ వైస్ ఛైర్మన్ గోపి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

ఉద్యోగాల పేరుతో మోసాలు: ఇద్దరి అరెస్టు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: కన్సల్టెన్సీ పేరుతో సుమారు రూ.70 లక్షల వరకు మోసం చేసిన కేసులో మరో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు చిత్తూరు క్రైమ్ పోలీసులు తెలిపారు. గత కొంత కాలంగా సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని ఆశ బలికి అమాయకులైన బి.టెక్ పూర్తిచేసిన విద్యార్థులను టార్గెట్ చేసి వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో సుమారు రూ.70 లక్షల వరకు డబ్బులు కాజేసిన జి.అనిల్ కుమార్ రెడ్డి మరియు శివ కుమార్ లను మార్చి 10వ తేదీన అరెస్ట్ చేసిన విషయం విదితమే. క్రైమ్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ వివరాల మేరకు.. మంగళవారం చిత్తూరు క్రైమ్ పోలీసులకు రాబడిన సమాచారం మేరకు క్రైమ్ ఇన్‌స్పెక్టర్, వారి సిబ్బందితో కలిసి చిత్తూరులోని కట్టమంచి చెరువు సమీపాన ఉన్న వివేకానంద విగ్రహం దగ్గర ప్రధాన నిందితుడైన అనిల్ కుమార్ మిత్రులు 1.మహర్షి గౌతం(25), 2. తిరుమల వరప్రసాద్(29) లను ఎంతో చాకచక్యంగా అరెస్టు చేసినట్లు తెలిపారు. తిరుపతిలోని కొర్లగుంటలో నివాసముంటున్న సాయి శ్రీనివాస్‌కు బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని అతని వద్ద నుండి డబ్బులు తీసుకొని అతన్ని మోసం చేశాడని బాధితుడి ఫిర్యాదు మేరకు చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి ఆదేశాలతో చిత్తూరు క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి ఈ కేసులో మరో ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు నలుగురు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు. వీరు దాదాపు 25 మందిని మోసం చేసినట్టు తెలుస్తోంది. మన రాష్ట్రంలోనే కాకుండా పక్క రాష్ట్రంలో ఇతని బాధితులు ఉండటంతో దానిపై కూడా విచారణ చేస్తామని, కన్సల్టెన్సీలపై దష్టి సారిస్తామని తెలియజేశారు. ఇలాంటి దళారులను నమ్మి మోసపోవద్దని, ఏదైనా కన్సల్టెన్సీ చేతిలో మోసపోయిన వారు ఉంటే వెంటనే వారి సంబంధిత పోలీస్ స్టేషన్ లో లేదా డయల్ 100 కు గాని తెలుపవలెనని చిత్తూరు పోలీసులు తెలిపారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన ముద్దాయిలు

మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి: ఎమ్మెల్యే వెంకటే గౌడ

ఆసరా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-వి.కోట: మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యం అని ఎమ్మెల్యే వెంకటే గౌడ తెలిపారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం వెలుగు మహిళా సమైఖ్య వారు నిర్వహించిన ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులుతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 40 గ్రామ సంఘాలు ఉండగా వాటిలో 1833 మహిళా సంఘాలు ఉన్నాయన్నారు. వీటిలో 1290 సంఘాలలో 11997 మంది సంఘసభ్యులు ఆసరా లబ్ధి పొందారన్నారు. ఈ పథకం కింద మండలానికి మొత్తం రూ.47,10,26,854 లు మంజూరు అయిందన్నారు. అందులో భాగంగా ప్రస్తుతం మూడో విడతగా రూ.11,78,56,241 లు మహిళా సంఘ సభ్యులు ఖాతాలో జమ చేశారన్నారు. మహిళా సంక్షేమ పథకాలతో పాటు అన్ని వర్గాల పేద ప్రజల అభివద్ధి కి చేయూతనిచ్చే అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న మన ముఖ్యమంత్రి కి మహిళలందరూ తమ దీవెనలతో ఆశీర్వదించాలని జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఎన్ నాగరాజు, జిల్లా పరిషత్ సలహా మండలి సభ్యులు గౌస్, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాల గురునాథ్, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, పెద్ద ఎత్తున మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో యువత, విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు నగర కమిషనర్ జె అరుణ తెలిపారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ యువత, విద్యార్థులకు ఆత్మ రక్షణ, వత్తి నైపుణ్యాలు, కళలు వంటి అంశాల్లో ప్రావీణ్యం సాధించడానికి వీలుగా వేసవిలో వివిధ రకాల కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. వేసవి శిక్షణ శిబిరంలో కరాటే, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జర్దారీ, పెయింటింగ్, పాట్ మేకింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ (ఎమ్మెస్ ఆఫీస్, వర్డ్, ఎక్సెల్), యోగ, కాలిగ్రఫీ కోర్సుల్లో నెల రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఆసక్తి కలిగిన వారు పేరు, కోర్సు, ఇతర వివరాలను 964035 6124 వాట్సాప్ నెంబర్ కు పంపి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈనెల 20వ తేదీ రిజిస్ట్రేషన్లకు ఆఖరు తేదీగా నిర్ణయించారు. ఈ అవకాశాన్ని యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-రొంపిచెర్ల: కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఓ సుజాత మంగళవారం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 6, 7, 8, 9 తరగతిలో ఖాళీ సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరానికి అన్ని తరగతులలో వున్న ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు హెచ్‌టీటీపీ ఎస్://ఏపీకేజీబీవీ.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఐఎన్ వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చని అన్నారు. ఆరవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఏప్రిల్ 20 చివరి తేదీ అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

10 కేజీల గంజాయి స్వాధీనం

స్వాధీనం చేసుకున్న గంజాయితో పోలీసులు

ప్రజాశక్తి-పలమనేరు: అక్రమంగా గంజాయి వ్యాపారం చేస్తున్న వారి వద్ద నుంచి 10 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మంగళ వారం పట్టణంలోని పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలమనేరు డిఎస్‌పి మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు పట్టణంలోని కాకతోపు సమీపంలో కిట్టన్న పెంకుల మిషన్ ముందర సిమెంటు రోడ్డుపై ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ముతున్నారనే సమాచారం రావడంతో సిఐ చంద్రశేఖర్, తహశీల్దార్ కుప్పస్వామి, ఎస్ఐ నాగరాజు, స్టేషన్ సిబ్బంది మరియు క్రైం పార్టీ సిబ్బందితో అక్కడ నిఘా పెట్టామన్నారు. అక్కడ ఒక మోటార్ సైకిల్ లో ఉన్న వ్యక్తి, ప్యాసింజర్ ఆటోలో ఉన్న అతనికి గంజాయి ప్యాకెట్‌ను ఇస్తుండగా వారిద్దరినీ పట్టుకొని విచారించగా కొత్త పేటకు చెందిన షేక్ సలీమ్, నీళ్ళకుంటకు చెందిన వెంకటేశ్‌గా ఉన్నట్లు తెలిపారు. షేక్ సలీమ్ అను అతను ఇంతకు మునుపు సారాయి, గంజాయి వ్యాపారం చేస్తూ ఉండేవాడని, అప్పుడు పోలీసులకు దొరికి కేసులు నమోదైనందున కొన్ని రోజులు ఆ వ్యాపారం చేయుట మానేసినాడని తెలిపారు. ఈ మధ్యకాలంలో మళ్ళీ గంజాయి వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని, ఒక సంవత్సరంగా విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నంకు తిరుపతి నుండి రైలులో తునికి అక్కడి నుండి బస్సులో నర్సీపట్నం కు పోయి అక్కడ సిమ్ నంబర్లను పదే పదే మారుస్తూ, పేర్లు, ఊర్ల గురించి చెప్పని వాళ్ళ వద్దకు పోయి గంజాయిని కొనుక్కొని వచ్చి, ఇక్కడి నుండి కర్నాటక రాష్ట్రం, మంగళూరులో అమ్ముతూ ఉండేవాడని తెలిపారు. అయితే రెండు వారాల క్రితం నర్సీపట్నం కు పోయి అక్కడ గుర్తు తెలియని వ్యక్తుల వద్ద 2 కేజీల గంజాయి కొనుక్కొని, అక్కడి నుండి వాళ్ళ ఇంటింటికి వచ్చినాడని, అయితే షేక్ సలీమ్ వద్ద ఉన్న గంజాయిలో 2 కేజీల ప్యాకెట్ ను గంగవరం మండలం, మేలుమాయి కొత్తూరు గ్రామానికి చెందిన వెంకటప్ప కు అమ్మినట్లు తెలిపారు. ఇప్పుడు పలమనేరు టౌన్, నీళ్ళకుంట గ్రామానికి చెందిన వెంకటేష్ కు 2 కేజీ ల గంజాయి ప్యాకెట్‌ను అమ్ముతుండగా వారిద్దరినీ పట్టుకొని 6 కేజీల గంజాయిని షేక్ సలీమ్ ఇంటివద్ద స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. మొత్తం 10 కేజీల గంజాయి, ఒక మోటార్ సైకిల్, ఒక ప్యాసింజర్ ఆటో స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులపై ఎన్‌డిపిఎస్ యాక్టు క్రింద పలమనేరు అర్బన్, గంగవరం పోలీసులు కేసు నమోదు చేసి, రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచామని తెలిపారు.

శ్రమకు తగ్గ వేతనం చెల్లించాలి: డిఆర్ఓ రాజశేఖర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: శ్రమకు తగ్గ వేతనం దినసరి కార్మికులకు చెల్లించాలని జిల్లా రెవిన్యూ అధికారి యన్.రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక డిఆర్ఒ సమావేశం హాల్‌లో కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఓంకార్ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి దినసరి కార్మికుల వేతన సవరణ నిమిత్తం పై చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగరి ఆర్డీఓలు, నగరపాలక సంస్థ చిత్తూరు, నగరి, పలమనేరు, కుప్పం, పుంగనూరు మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు భవనాలు, విద్యుత్ అటవీ, వ్యవసాయ, కాణిపాకం, బోయకొండ ఆలయాల, శాఖల అధికారులు, డిఆర్‌డిఎ, డ్వామా, మెప్మా పీడీలు, ద్రావిడ విశ్వవిద్యాలయం రిజిస్టర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో ప్రభుత్వ కార్యాలయాలలో పని చేస్తున్న కార్మికులను నైపుణ్యం, కొంత నైపుణ్యం, నైపుణ్యం లేని కార్మికులు ఇలా మూడు కేటగిరీలుగా విభజించి గ్రామీణ ప్రాంతం, మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులకు దినసరి వేతనం గత సంవత్సరంలో నిర్ణయించిన రేట్లకు అదనంగా 5 శాతం పెంచి ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2023 నుండి అందజేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పెంచిన 5 శాతంతో కలిపి 2024 మార్చి 31 వరకు అమలు చేయాలన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో దినసరి కార్మికుల వేతనం ఈ క్రింది విధంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం లేని కార్మికులకు రూ.488, కొంత నైపుణ్యం కలిగిన కార్మికులకు రూ.512, నైపుణ్యం కలిగిన కార్మికులకు రూ.539, మున్సిపాలిటీలలో నైపుణ్యం లేని కార్మికులకు రూ.563, కొంత నైపుణ్యం కలిగిన కార్మికులకు రూ.591, నైపుణ్యం కలిగిన కార్మికులకు రూ.621. నగర పాలక సంస్థలో పని చేసే దినసరి కార్మికుల కు నైపుణ్యం లేని కార్మికులకు రూ.614, కొంత నైపుణ్యం కలిగిన కార్మికులకు రూ.646, నైపుణ్యం కలిగిన కార్మికులకు రూ.679 లు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 1 నుండి 5 శాతం పెంచిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం లేని కార్మికుల కు రూ.512, కొంత నైపుణ్యం కలిగిన కార్మికులకు రూ.538, నైపుణ్యం కలిగిన కార్మికులకు రూ.566, మున్సిపాలిటీలలో నైపుణ్యం లేని కార్మికులకు రూ.591, కొంత నైపుణ్యం కలిగిన కార్మికులకు రూ.621, నైపుణ్యం కలిగిన కార్మికులకు రూ.652, నగర పాలక సంస్థలో నైపుణ్యం లేని కార్మికులకు రూ.645, కొంత నైపుణ్యం కలిగిన కార్మికులకు రూ.678, నైపుణ్యం కలిగిన కార్మికులకు రూ.713 లు. ఈ సమావేశంలో డ్వామా పిడి గంగభవాని, చిత్తూరు ఆర్డీఓ రేణుక, కాణిపాకం ఆలయ ఏఈఓ టి.రవీంద్ర బాబు, సహాయ కార్మిక శాఖ అధికారి జగదీష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న డిఆర్ఓ రాజశేఖర్

పెట్రోలు బంకుల్లో తనిఖీ

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పెద్ద ఉప్పరపల్లి సమీపంలో ఉన్న పెట్రోల్ బంకును తహశీల్దార్ శ్యాం ప్రసాద్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దారు పెట్రోల్ బంకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మండలంలోని ఏ పెట్రోలు బంకుల్లోనూ ఉచితంగా గాలి నింపే యంత్రాలు పనిచేయడం లేదని, మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేవని ప్రజాశక్తి తహశీల్దార్ కు తెలియజేయగా త్వరలో అన్ని పెట్రోల్ బంకుల్లో వినియోగదారుల సౌకర్యార్థం ఉచిత సేవలను నిరంతరం కొనసాగేలా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, బంకు సిబ్బంది పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వీడండి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: విధుల్లో నిర్లక్ష్యం వీడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రకాష్ అన్నారు. మంగళవారం మండలంలోని తుంబకుప్ప ప్రాథమిక కేంద్రంను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం నెలవారీ జరిగే ఆశ సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ కుప్పం ప్రాథమిక వైద్యులు లోహిత్ చంద్ర రాయలు, సిహెచ్ఒ షమామ్, ఎంపిహెచ్ఒ బహస్పతి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'చంపడం ఎంతవరకు న్యాయం'

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో హత్యకు గురైన నాగరాజు కుటుంబ సభ్యులను మంగళవారం రాష్ట్ర వడ్డెర సంఘం డైరెక్టర్ మురగయ్య పరామర్శించారు. అనంతరం మురగయ్య విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ పేరుతో నాగరాజు ను పిలిపించి హత్య చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఇందుకు కారకులైన అగ్ర కులస్తులు బట్టే చాణిక్య ప్రతాప్, అతని తమ్ముడు రిపుంజయ, మరొక వ్యక్తి గోపీనాథ్ రెడ్డి ని ఇంతవరకు పోలీసులు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఇకనైనా పోలీసులు స్పందించి నాగరాజు మతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

తాత్కాలిక గదుల నిర్మాణాలపై నిరసన

ప్రజాశక్తి-పలమనేరు: పట్టణంలోని జవిలివీధిలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన తాత్కాలిక గదుల నిర్మాణాల ఏర్పాటును నిరసిస్తూ మంగళవారం పలమనేరు తెలుగుదేశం పార్టీ నాయకులు, సిపిఐ నాయకులు జవిలివీధిలోని రహదారిపై బైఠాయించి నిరసన తెలియజేశారు. ప్రభుత్వ స్థలాలను అధికారులు కాపాడాలని, అధికార పార్టీ నేతలకు అప్పనంగా అప్పగించడాన్ని వారు ఖండించారు. అధికార పార్టీ నేతలు దోచుకుంటూ దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని వారు తెలిపారు. టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆర్బిసి కుట్టి, గిరిబాబు, గ్యాస్ నాగరాజు జగదీశ్వర్ నాయుడు, మదన్‌మోహన్, చిన్ని, సిపిఐ నాయకులు సుబ్రహ్మణ్యం, టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

జగనన్న గృహాల పరిశీలన

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని లక్కనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో జరుగుతున్న జగనన్న కాలనీ నూతన గహ నిర్మాణాలను మంగళవారం లక్కనపల్లి సర్పంచ్ కష్ణారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో లక్కనపల్లి గ్రామపంచాయతీ అభివద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ రాజేంద్ర, ప్రభాకర్ రెడ్డి, మధు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

25 దళిత కుటుంబాలు టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని పెద్ద కాల్వ పంచాయతీ మిట్టదళితవాడలోని వైసీపీకి చెందిన 25 కుటుంబాలు ఆ పంచాయతీకి చెందిన టీడీపీ నేతలు దీపక్ నాయుడు, హరీష్, సంపత్, సురేంద్రరెడ్డి, లాయర్ శరవణ కుమార్‌ల సహకారంతో మండలం టీడీపీ నేతలు, నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్ భీమనేని చిట్టిబాబునాయుడు సమక్షంలో మంగళవారం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి చిట్టిబాబు నాయుడు టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు స్వామిదాస్, చిత్తూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవసుందరం, చిత్తూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు వెంకటేష్, నియోజకవర్గ యువత అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ పాల్గొన్నారు.

విద్యాశాఖలో ఆకలి కేకలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: విద్యాశాఖలో ఆకలి కేకలు ఎక్కువైపోతున్నాయని సిఆర్‌పి జిల్లా అధ్యక్షులు విశ్వనాథ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సిఆర్‌పి కార్యాలయ ఆవరణంలో రాష్ట్ర సమగ్ర శిక్ష జేఏసీ పిలుపుమేరకు భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు విల్వనాద్ మాట్లాడుతూ విద్యాశాఖలో కాంటాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న సీఆర్పీలు, కంప్యూటర్లు, ఐఈఆర్టీ ఉపాధ్యాయులు, మెసెంజర్లకి గత రెండు నెలలుగా జీతాలు అందివ్వడం లేదని వాపోయారు. అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు దేవరాజులు, కష్ణమూర్తి, సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన టీడీపీ నాయకులు

ప్రజాశక్తి-నగరి: మండలంలోని ముడిపల్లి రామాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం రామాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీపీ నాయకుడు మనోహర్ నాయుడు, ఆయనతో పాటు 30 మంది అనుచరులు వైసీపీలో చేరారు. వారిని మంత్రి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. మంత్రి సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ భార్గవి, ఆర్బికే చైర్మన్ బుజ్జిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి, నాయకులు సుదర్శనం నాయుడు, సర్పంచ్ ప్రకాష్, ఎంపీటీసీ కష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రైలు ఎక్కుతూ కాలుజారి రైల్వే ట్రాక్ పై పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చిత్తూరు రైల్వే స్టేషన్‌లో చోటుచేసుకుంది. వివరాలు.. ఐరాల మండలానికి చెంది న ధనుంజయ(70) సోమవారం రాత్రి రెండవ ప్లాట్‌ఫాంలో రైలు ఎక్కుతూ కాలుజారి రైల్వే ట్రాక్ పై పడ్డాడు, అదే సమయంలో కాట్పాడి ప్యాసింజర్ రావడంతో పట్టాల సందులో ఇరుక్కుపోయాడు. తీవ్ర గాయాల పాలైన ధనుంజయను ఎస్ఐ ప్రవీణ్ కుమార్, రైల్వే పోలీస్ సిబ్బంది చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

నాటు సారా స్వాధీనం

ప్రజాశక్తి-రొంపిచెర్ల: అక్రమంగా విక్రయానికి తరలిస్తున్న నాటు సారాను స్వాధీనం చేసుకొని, నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎన్ఫోర్స్‌మెంట్ సీఐ శ్రీనివాస్ మూర్తి మంగళవారం తెలిపారు. శ్రీనివాస్ మూర్తి కథనం మేరకు వివరాలు ఇలా... రొంపిచెర్ల నుంచి గానుగచింతకు, పెద్దమల్లెలకు వెళ్ళే మలుపు మార్గంలో పీలేరు మండలం, జాండ్లకు చెందిన లక్ష్మీరెడ్డి అను వ్యక్తి నాటుసారా అక్రమంగా తరలిస్తున్నారని అందిన రహస్య సమాచారం మేరకు కాపు కాసి నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అతని వద్ద 5 లీటర్ల నాటు సారాని స్వాధీనం చేసుకొని, అతనిని అరెస్టు చేసి, నిందితుడిని పీలేరు కోర్టుకు హాజరుపరచగా జడ్జి రిమాండ్‌కు ఆదేశించినట్లు తెలిపారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, విజయ్, ఈసీలు మధు, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ లెక్చరర్ మృతికి సంతాపం

ప్రజాశక్తి-పలమనేరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకులుగా పనిచేసి పదవీ విరమణ చెందిన ఆర్.రఘుపతి(83) మృతి చెందడంతో ముత్తాచారిపాలెంలోని వారి స్వగహంలో పలువురు మంగళవారం నివాళులు అర్పించారు.

ఈడిగ గౌడ సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: టీడీపీ రాష్ట్ర ఈడిగ గౌడ సభను జయప్రదం చేయాలని జిల్లా గౌడ సంఘ కన్వీనర్ బస్సు నాగరాజు గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన రాజమండ్రిలో జరుగు ఈడిగ, గౌడ, శ్రీశయన, యాత , శెట్టిబలిజ సాధికార రాష్ట్ర సమావేశానికి జిల్లాలోని టీడీపీ ఈడిగ నాయకులు, ఈడిగ బిసి సాధికార రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు అందరూ పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.

పత్తికొండలో పర్యటించిన శాసనసభ్యులు

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని పత్తికొండ పంచాయతీలో మంగళవారం శాసనసభ్యులు వెంకటే గౌడ పర్యటించి పలు అభివద్ధి కార్యక్రమాలపై సర్పంచితో చర్చించారు. అనంతరం పంచాయతీలో అన్ని గ్రామాల్లో ఆయన తిరిగి ప్రజలతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే సమస్యలను పరిష్కరించాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఇటీవల జరిగిన సర్పంచ్ కుమార్తె వివాహం సందర్భంగా వధూవరులను ఆశీర్వదించారు.

ఆశ వర్కర్లకు అవగాహన

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల అధ్యక్షతన ఆశా డే సందర్భంగా అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గర్భిణులను 3 నెలల లోపల గుర్తించి డాక్టర్ పరీక్షలు, రక్త పరీక్షలు చేయించాలని ఆశా సిబ్బందికి సూచించారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE PUTTUR
O.E.P. NO. 1 / 2023
O.S.NO. 227/2017

BETWEEN:
K.J.GOPINATH ....Decree holder
And:
C.G.SOMU ......Judgement debtor

NOTICE TO JUDEGEMENT DEBTOR

To
C.G.SOMU,
S/o Late C.K.GODAVARI,
D.No.3-4, M.G.Road,
Ekambarakuppam,
Nagari Municipality,
Chittoor District. A.P.

Please to take that notice that the above case is posted for your appearance on 10-04-2023 before the Hon'ble Senior Civil Judge court Puttur at 10.30 A.M either in person or through an your advocate, failed to attend before court on the said date by you are an advocate the matter will be decided in your obsence.

By order of court
P. CHIRANJEEVULU,
ADVOCATE FORDHR

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT CHITTOOR
ARC.No. 123 OF 2022

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli Rep., by its Legal Officer **..Disputant**
And:
S. Sreenivasulu & others **..Opponents**

SUMMONS TO OPPONENTS NO.3 & 4

To
3. J. Somanna, S/o. Late J. Ganganna, Working as Driver, Madanapally-1 Depo, APSRTC, Madanapally, Chittoor District, Residing at D.No:-5-86, Balaji Nagar, Kondamarripalli, Basinikonda, Madanapally Chittoor District, Pin 517325.
4. K. Naganji, S/o. Late K. Kallurappa, Working as Driver, Madanapally-1 Depo, APSRTC, Madanapally, Chittoor District, Residing at D.No:-12-28, Gattu, Madanapally, Chittoor District, Pin517350.

Sir's,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 114 OF 2021

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Tirupati-1 Rep., by its Legal Officer **..Disputant**
And:
U. Balaji & others **..Opponents**

SUMMONS TO OPPONENTS NO. 1 & 2

To
1. U.Balaji, S/o. U.Polaiah, Residing at D.No:-4-5- 1189D, Giri Puram, Tirupati Urban Mandal, Chittoor District, Pin 517501.
2. B.Praveen Rao, S/o. B.Darga Rao, Working as Office Sub-ordinate, Unit Offcier, PH Unit, TTD, Tirupati, Chittoor District, Residing at D.No:-20-1-422/1B, Maruthi Nagar, Korlagunta, Tirupati Urban Mandal, Chittoor District, Pin 517501.

Sir's,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 107 OF 2022

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Tirupati-1 Rep., by its Legal Officer **..Disputant**
And:
S.Abilash Kumar Raju & others **..Opponents**

SUMMONS TO OPPONENTS NO. 4

To
4. G.Giri Prasad Raju, S/o. G.Sivaraju, D.No:-13-8-302, Residing at Tataih Gunta, Tirupati Urban Mandal, Chittoor District, Pin 517501.

Sir's,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT CHITTOOR
ARC.No. 83 OF 2021

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Tirupati-1 Rep., by its Legal Officer **..Disputant**
And:
K. Jeeva Rathnam & others **..Opponents**

SUMMONS TO OPPONENTS NO. 3 & 5

To
3. B. Ramaraju, S/o B. Chengaiah, Working as Radio Grapher, Deputy Director Admin Office, RIMS General Hospial Kadapa Town & District, Residing at D.No:- 4-5-116/A, Giripuram, Tirupati, Chittoor Disrict, Pin: 517501.
5. K.P. Damodharam, S/o K. Pandurangam, Working as Junior Assistant, SVRR Govt General Hospital, Tirupati, Chittoor District, Residing at D.No:-6-3-181, Manchala Street, Tirupati, Chittoor District, Pin: 517501.

Sir's,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 83 OF 2022

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Chittoor Rep., by its Legal Officer **..Disputant**
And:
P. Manoj Kumar & others **..Opponents**

SUMMONS TO OPPONENTS NO.2

To
2. J. Surendra, S/o. J. Raghupathi Chetty, Working as Police Constable (AR PC NO:555), AR 13th Platoon, Chitoor Town & District Residing at D.No:- 1-92, Mogili Venkatagiri Village & Post, Bangarupalem Mandal,Chittoor District, Pin 517429.

Sir's,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 105 OF 2022

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Tirupati-2 Rep., by its Legal Officer **..Disputant**
And:
V. Sowjanya & others **..Opponents**

SUMMONS TO OPPONENTS NO. 1

To
1. V. Sowjanya, W/o V. Durga Prasad, Residing at D.No:- 18-1-455, Bhavani Nagar, Tirupati, Chittoor District, Pin: 517501.

Sir's,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 106 OF 2022

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Tirupati-2 Rep., by its Legal Officer **..Disputant**
And:
B. Muna Swamy & others **..Opponents**

SUMMONS TO OPPONENTS NO. 2 to 4

To
2. J. Srihari Babu, S/o J. Krishnaiah, Working as Driver, Mangalam Depo, APSRTC, Mangalam, Chittoor District, Residing at D.No:- 1- 204A, Kolla Street, Nagari, Chittoor District, Pin: 517590.
3.T. Bhaskar Rao, S/o P.Muni Lakshmaiah,Working as SG Teacher, MPP School, Pilligundlaoalli, SR Puram Mandal, Chittoor District, Residing at D.No:- 12-05/B, Peddaharijanawada, Karveti Nagar, Chittoor District, Pin: 517582.
4. I. Pratheep, S/o I. Jayaram, Working as Helper, Mangalam Depo, APSRTC, Mangalam, Chittoor District, Residing at D.No:- 4-98, Brhamanaveedhi, Karveti Nagar, Chittoor District, Pin:517582.

Sir's,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 107 OF 2021

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapally Rep., by its Legal Officer **..Disputant**
And:
P. Sailaja & others **..Opponents**

SUMMONS TO OPPONENTS NO.4

To
4.K.Hemalatha,W/o. K.Gopi Kumar, Working as SG Teacher, MPP School, Dasarlapalli,Ramasamudram Mandal, Chittoor District, Residing at D.No:-28- 83-2-3-4, Kotha Peta, Surya Nagar Road, Punganur Town & Mandal, Chittoor District, Pin 517247.

Madam,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/- SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT CHITTOOR
ARC.No. 110 OF 2022

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Chittoor Rep., by its Legal Officer **..Disputant**
And:
K. Gopala Krishna Murthy & others **..Opponents**

SUMMONS TO OPPONENTS NO.3

To
3. G. Thulasi Ramaiah, S/o. G. Venkata Muni Chetty, Working as Line Man, APSPDCL, Pakala, Chittoor District, Residing at D.No:-3-26, Gandlapalli, K.Oddepalli Post, Chittoor District, Pin 517126.

Sir's,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 110 OF 2021

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Piler Rep., by its Legal Officer **..Disputant**
And:
A. Chandra Sekhar Raju & others **..Opponents**

SUMMONS TO OPPONENTS NO.2

To
2. P.Hari Priya, S/o. P.Srinivasulu, working as MPHA(F), Primary Health Center, Peddapanjani, Chittoor District. Residing at Aremarthinapalli, Kenamakulapalli, Shanthipuram Mandal, Chittoor District, Pin 517423.

Sir's,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 112 OF 2022

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Chittoor Rep., by its Legal Officer **..Disputant**
And:
M. Venkatachalam & others **..Opponents**

SUMMONS TO OPPONENTS NO.2

To
2. S. Pavan Kumar, S/o S. Chandra Sekhar, Working as PET, ZP High School, Singasamudram Village, Rama Kuppam Mandal, Chittoor District, Residing at D.No:- 2-56A, Jayaramarao Street, Gst Center, Srikalahasti, Chitoor District, Pin: 517644.

Sir's,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 113 OF 2022

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli Rep., by its Legal Officer **..Disputant**
And:
S. Nagulaiah & others **..Opponents**

SUMMONS TO OPPONENTS NO.3

To
3. C. Thyagaraju, S/o Late Muniswami, Working as Forest Beat Officer, Kalicherla Beat of Thambanapalli Section, Madanapally, Chittoor District, Residing at D.No : 3-179, Nakkaladinne, Bangalore Road, Pappareddy gari Palli, Madanapally, Chitttor District, Pin : 517325.

Sir's,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT CHITTOOR
ARC.No. 114 OF 2022

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli Rep., by its Legal Officer **..Disputant**
And:
B. Rudra Kumar & others **..Opponents**

SUMMONS TO OPPONENTS NO.1,4 & 5

To
1. B. Rudra Kumar, S/o. B. Chengal Rayudu, Working as SG Teacher, MPP School, Jeedimakulapalli, Rama Kuppam Mandal, Chittoor District, Residing at D.No:- 5-31, Abbaiahpuram Village, Thurupupalli Post, Penumur Mandal, Chittoor District, Pin: 517126.
4. S. Pavan Kumar, S/o S. Chandra Sekhar, Working as PET, ZP High School, Singasamudram Village, Rama Kuppam Mandal, Chittoor District, Residing at D.No:- 2-56A, Jayaramarao Street, Gst Center, Srikalahasti, Chitoor District, Pin: 517644.
5. K. Hemanth Kumar, S/o K. Ananda, Working as SG Teacher, MPP School, Birugundlapalli Village, Rama Kuppam Mandal, Chittoor District, Residing at Kaminayanapalli Village, Lakkanapalli Post, Baireddypalli Mandal, Chittoor District, Pin: 517415..

Sir's,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT CHITTOOR
ARC.No. 116 OF 2022

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli Rep., by its Legal Officer **..Disputant**
And:
M. Venkatachalam & others **..Opponents**

SUMMONS TO OPPONENTS NO.2 to 5

To
2. P. Purnima, W/o D. Eswarachari, Working as Language Pandit (Telugu), Z.P. High School, Dasegownur, Kuppam Mandal, Chittoor District, residing at D.No. 3-125/2, Kolimi Street, Thaguvaripalli Post, Bangarupalyem Mandal, Chittoor district.
3. K. Hemanth Kumar, S/o K. Ananda, Working as S.G. Teacher, MPP School, Birugundlapalli Village, Rama Kuppam Mandal, Chittoor District, Residing at Kaminayanapalli Village, Lakkanapalli Post, Baireddipalli Mandal, Chittoor District.
4. J. Somalatha, D/o J. Gurrappa, Working as S G Teacher, MPP School, Peddagatigapalli Village, Rama Kuppam Mandal, Chittoor District, Residing at D.No. 8-75, Boyalabbavi Veedhi, Karveti Nagaram, Chittoor District.
5. B. Rudra Kumar, S/o B. Chengal Rayudu, Working as S G Teacher, MPP School, Jeedimakulapalli, Ramakuppam Mandal, Chittoor District, residing at D.No. 5-31, Abbaiahpuram Village, Thurupupalli Post, Penumur Mandal, Chittoor District.

Sir's,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 117 OF 2022

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli Rep., by its Legal Officer **..Disputant**
And:
M. Kumar & others **..Opponents**

SUMMONS TO OPPONENTS NO.4

To
4. G.Narayana Swamy, S/o. G.Venkatramana, working as School Assistant (Social), ZP High School, Chembakur, Ramasamudram Mandal, Chittoor District,, Residing at Bommana Cheruvu, Vempalli, Madanapalli, Chittoor District, Pin 517325.

Sir's,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT CHITTOOR
ARC.No. 120 OF 2022

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli Rep., by its Legal Officer **..Disputant**
And:
T. Rajendra Kumar & others **..Opponents**

SUMMONS TO OPPONENTS NO.1 & 5

To
1. Rajendra Kumar, S/o. T. Venkateswarlu, Working as Executive Engineer, AP State Housing Corporation, Madanapally, Chittoor District, Residing at D.No:- 2- 250-E-4-2-B-2, Reddies Colony, Madanapally, Chittoor District, Pin: 517325.
5. C. Sreenivasulu Chetty, S/o C. Dora Swamy Chetty, Working as Senior Assistant,EE(H), AP State Housing Corporation, Madanapally, Chittoor District,Residing at D.No:- 17-470/B, NVR Street, Nehru Nagar, Madanapally, Chittoor District, Pin: 517325.

Sir's,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 121 OF 2022

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli Rep., by its Legal Officer **..Disputant**
And:
T. Rajendra Kumar & others **..Opponents**

SUMMONS TO OPPONENTS NO. 1

To
1. T. Rajendra Kumar, S/o T. Venkateswarlu, Working as Executive Engineer, AP State housing Corporation, Madanapalli, Chittoor District, Residing at D.No. 2-250-4-2-B-2, Reddies Colony, Madanapalli, Chittoor District.

Sir's,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 122 OF 2022

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli Rep., by its Legal Officer **..Disputant**
And:
T. Rajendra Kumar & others **..Opponents**

SUMMONS TO OPPONENTS NO. 1, 2 and 4

To
1. T. Rajendra Kumar, S/o T. Venkateswarlu, Working as Executive Engineer, AP State housing Corporation, Madanapalli, Chittoor District, Residing at D.No. 2-250-4-2-B-2, Reddies Colony, Madanapalli, Chittoor District.

Sir's,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI